

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE


సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 125 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 02, ఏప్రిల్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







# పాస్టర్ హత్య.. ప్రపంచానికే మచ్చ!

## సుమారు 30 దేశాలలో సువార్త ప్రకటించిన దైవజనులు

పచ్చ మీడియా కండ్లకు పచ్చకామెర్లెక్కాయి అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తున్నాయి

అసలైన నిజాలను జీర్ణించుకోలేకపోతున్న ఉన్మాదులు

పాస్టర్ పార్థివ దేహంపై విపరీతమైన హత్య ఆధారాలు ఉన్నాయి

కల్లెదుటే క్రైమ్ సీన్ కనిపిస్తుంటే విచారణ అధికారులకు ఎందుకు కనిపించడం లేదు

చిత్రహింసలు పెట్టి చివరకు కడతేర్చారు

ఎన్ని తప్పుడు సీన్స్ క్రియేట్ చేస్తున్నారు "రా "చెత్త వెధవల్లారా !

ఒక్క టీవీ ఛానలైనా ఒక్క పత్రిక పేపరైనా క్రైమ్ సీనును ఎందుకు ప్రచారం చేయడం లేదు

ఐజి అశోక్ కుమార్ విచారణలో నిజాయితీ కనిపిస్తుంది

పోస్టుమార్టం నిర్వహించిన అధికారులారా తస్మాత్ జాగ్రత్త

డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

మనిషి మనిషిలా బతకాలంటే చాలా కష్టం అదే మనిషి మృగంలా బ్రతకాలంటే చాలా సులభమని నేటి దినాలను చూస్తే సునాయాసంగా అర్థమైపోతుందని డాక్టర్ బరిగెల శివ హెచ్చరించారు. ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవ సమాజానికి పరిచయం అవసరం లేని పేరు డాక్టర్ రెవరెండ్ పగడాల ప్రవీణ్ అంటూ కితాబిచ్చారు.కడప జిల్లాలోని పొద్దుటూరు గ్రామంలో జన్మించిన ప్రవీణ్ పగడాల చిన్ననాటి నుండి చురుకైన వ్యక్తిగా మేధాశక్తి కలిగిన పరిజ్ఞానంతో ఎదిగాడన్నారు. తండ్రి ముస్లిం తల్లి క్రైస్తవురాలైనప్పటికీ తన తల్లి అడుగుజాడల్లో క్రైస్తవంలో పెరిగి జీవించారన్నారు. అకస్మాత్తుగా తన అన్నపై దాడి జరగగా దాడి చేసిన వాళ్లను తిరిగి దాడి చేయడంతో కేసులపాలై ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. అదే సమయంలో కడప జిల్లా అంటేనే ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా గొడవలకు ప్రత్యేకమైన ప్రాంతంగా ఉంటున్నప్పటికిని ప్రవీణ్ తల్లిదండ్రులు తనను చిన్ననాటి నుండి ఉన్నత చదువులు చదివించాలని ఆరవ తరగతిలోనే హాస్టల్లో వేసి చదివించారు. తన చిన్ననాటి నుండి సామాజిక భావాలతో క్రిస్టియన్ తోపాటు ఇతరత్రా భావజాలాలపై పట్టుదలతో పెరిగిన ప్రవీణ్ మధ్యప్రదేశ్ ఇండోర్లో తన ఎంబీఏను పూర్తిచేసుకుని అక్కడే నార్త్ ఇండియాలోనే 11 ఏళ్ల పాటు ఉన్నారన్నారు. 2006లో అదే ప్రాంతానికి చెందిన జెస్సికా పగడాలను వివాహం చేసుకున్నారు. ఇద్దరు కుమార్తెలకు జన్మనిచ్చిన ప్రవీణ్ జెస్సికా దంపతులు సేవా రంగంలో ఊహించని స్థాయిలో ఎదిగారు. 1997లో హైదరాబాదులో జరిగిన క్రైస్తవ ఉజ్జివ కూటమి సభలో పాల్గొన్న ప్రవీణ్ పగడాలకు దైవదర్శనం రూపంలో నీవు ప్రపంచానికి వెలుగు కాబోతున్నావు అనే స్వరం వినిపించడంతో ఒక్కసారిగా తన జీవనశైలిని, జీవిత విధానాన్ని మార్చుకొని దేవునికి సమర్పించుకొని తన పరిచర్యలో భాగంగా సువార్త రాజ్య వ్యాప్తి కొరకు ఎనలేని కృషి చేశారన్నారు. ప్రపంచవ్యాప్తంగా సుమారుగా 30 దేశాలలో సువార్తను ప్రకటించిన పాస్టర్ ప్రవీణ్ పగడాల వ్యాపార రంగంలోనూ తనదైన శైలిలో దూసుకుపోయారు. హైదరాబాదులో, అమెరికాలో సాఫ్ట్వేర్ కంపెనీలు నిర్మించుకొని వ్యాపారం ద్వారా వచ్చే సొమ్మును వందలాది పేదలకు, బడుగు బలహీన వర్గాలకు,వృద్ధాశ్రమాలకు ,అనాధాశ్రమాలకు, సేవలు రూపంలో అందిస్తూ తన ఉదారతను చాటుకున్నారన్నారు. తన ఇద్దరు పిల్లలతో సహా తల్లిదండ్రులు లేని మరో 14 మంది పిల్లలను దత్తత

- మిగతా 3లో..




## పేదల ఆత్మగౌరవం పెంచేలా సన్నబియ్యం పంపిణీ

మోడీ ఫోటోలు పెట్టాలన్న బండి వ్యాఖ్యలకు కౌంటర్

ఆదాయం సమకూరుస్తున్న సిఎంల ఫోటోలు చాలా పెట్టాలి

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్య

2

## ఢిల్లీ చేరుకున్న చిలీ అధ్యక్షుడు

### ప్రధాని మోడీతో భేటీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్1(జై భీమ్ న్యూస్):**

చిలీ అధ్యక్షుడు గాబ్రియేట్ బోరిక్ ఫాంట్ భారత్ పర్యటనలో భాగంగా ఢిల్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో భారత ప్రధాని మోడీని ఆయన కలిశారు. ఇరు దేశాల నేతలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడించారు.కాగా, భారత్ పర్యటనలో భాగంగా ఫాంట్ ఢిల్లీలోని మహాత్మాగాంధీ రాజ్‌ఘాట్‌కు చేరుకుని గాంధీజీకి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా 'చిలీ మంత్రులు, పార్లమెంటు- సభ్యుల బృందం ఢిల్లీలోని మహాత్మాగాంధీ గౌరవార్థం నిర్మించిన రాజ్‌ఘాట్ వద్ద చేరుకుని ఆయనకు నివాళు లర్పించాము. భారతదేశం ఆయన వారసత్వాన్ని గుర్తుచేస్తుంది. ఈ సందర్భంగా మేము ఉమ్మడి ఆసక్తులను పంచుకోవడమే కాదు.. మా ప్రజల భవిష్యత్తు కోసం గొప్ప అవకాశాలనే కాదు.. ప్రాథమిక విలువలను పంచుకున్నాము' అని ఫాంట్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.



## కాకాణికి హైకోర్టులో చుక్కెదురు

మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమన్న హైకోర్టు

2




## కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్లల్లో నీళ్లు

ఇలాంటి దుస్థితి వస్తుందనుకోలేదు

రజతోత్సవ సభపై వరంల్ నేతలో కేసీఆర్ చర్చ

**గజ్వెల్,ఏప్రిల్1(జై భీమ్ న్యూస్):**



కాంగ్రెస్ పాలన అంటేనే వింతైన పాలన అని.. రాష్ట్రంలో మార్పు కోరుకున్న రైతుల కళ్లలో కన్నీళ్లే మిగిలాయని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని.. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చే విధంగా బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఉండాలని అన్నారు. వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామ స్థాయి నుంచి రాష్ట్రా స్థాయి వరకు పార్టీ కమిటీలు వేసి.. ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. భారాస రజతోత్సవ సభ కోసం జనం ఆతృతతో ఎదురుచూస్తున్నారని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. పార్టీ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో కేసీఆర్ మంగళవారం సమావేశమయ్యారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమిపూజ చేయనున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు- చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశర చేశారు. కాంగ్రెస్ పాలన వింతంగా ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లే మిగిలాయన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా తాను ఊహించలేదని చెప్పారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## నేడు పార్లమెంట్ ముందుకు వక్ఫ్ బిల్లు

సాధారణ మెజార్టీతో గట్టెక్కే చాన్స్

బిల్లును వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్


పార్లమెంట్‌కు హాజరు కావాలని ఎన్‌డిఎ ఎంపిలకు ఆదేశం

6




## సన్నబియ్యం పంపిణీలో తేడారాకుండా చూడాలి

కలెక్టర్లను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి



6

## 2026 నాటికి నక్సలిజం నిర్మూలనే లక్ష్యం

నక్సల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య ఆరుకు చేరిక

హోంమంత్రి అమిత్ షా వెల్లడి

6



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో పిటిషన్




**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో పిటిషన్ ధాఖలైంది, ఆ భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటిం చాలని కోరుతూ వట ఫౌండేషన్ అనే స్వచ్ఛంధ సంస్థ తెలంగాణ హైకోర్టులో మంగళవారం పిటిషన్ దాఖలు చేసింది. హైదరాబాద్ హెచ్‌సీయూ భూముల అంశం ప్రస్తుతం రాజకీయ టర్న్ తీసుకుంది. ఈ భూములు ప్రభుత్వా నివేనని టీజీఐఐసీ సోమ వారం ప్రకటన విడుదల చేసింది. హెచ్‌సీయూలో సర్వే నిర్వహించలేదని ఆ సంస్థ రిజిస్ట్రార్ ప్రకటించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఈ 400 ఎకరాలను 2003లో అప్పటి ప్రభుత్వం ఐఎంజీ భారత్ అనే కంపెనీకి కేటాయించింది. అయితే ఈ భూమిపై న్యాయపోరాటం చేసి ఈ భూమిని స్వాధీనం చేసు కున్నామని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ప్రకటించారు. అయితే ఈ భూమితో హెచ్‌సీయూకు ఎలాంటి సంబంధం లేదని కూడా ప్రభుత్వం చెబుతోంది. ఈ భూమిని విక్రయించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. హెచ్ సీ యూలోని విద్యార్థి సంఘాలు కూడా ఈ భూ మల విక్రయాన్న నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు.

# హైదరాబాద్‌లో విదేశీ యువతిపై అత్యాచారం

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



నగరంలోని పహాడీషరీఫ్ పీఎస్ పరిధి లో సోమవారం రాత్రి ఈ దారుణం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జర్మనీకి చెందిన ఓ యువతి నగరాన్ని సందర్శించేందుకు ఇటీవల హైదరాబాద్ వచ్చింది. మీర్‌పేట మందమల్లమ్మ సెంటర్ వద్ద గతరాత్రి ఒంటిరిగా రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుంది. ఆమెను చూసిన కొందరు కామాంధులు.. తాము లిఫ్ట్ ఇస్తామని యవతిని నమ్మించారు. వారి మాటలు నమ్మిన బాధితురాలు కారులో ఎక్కంది. అనంతరం ఆమెను పహాడీ షరీఫ్ శివారు ప్రాంతానికి తీసుకెళ్లారు. కారులోనే యువకులు ఒక్కొక్కరు వంతులవారీగా బాధితు రాలిపై అత్యాచారానికి పాల్పడ్డారు. మ్మొత్తం ముగ్గురు యువకులు ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. అనంతరం ఘటన జరిగిన నిర్మానుష్య ప్రాంతంలోనే ఆమెను వదిలేసి పరార య్యారు. ఘటన జరిగిన కాసేపటికి తేరుకున్న యువతి.. నేరు పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. జరిగిన విషయాన్ని చెప్పి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. రెండు బృందాలుగా విడిపోయి నిందితుల కోసం గాలిస్తు న్నారు. ఆ ఏరియాలో సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. అయితే ఈ ఘటనకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# సాధన రిసార్ట్‌లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**పాల్గొన్న 1990-91 పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు**
**చిన్ననాటి స్మృతులను నెమరు వేసుకున్న జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల కమలాపూర్ స్నేహితులు**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలోని సాధన విలేజ్ రిసార్ట్ లో అత్యంత వైభవోపేతంగా కమలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని, విద్యార్థులు 1990 - 91 బ్యాచ్ వారు భాషబోయిన దేవేందర్ గౌడ్, దాసి ఉషాకాంత్, నద్దునూరి భద్రయ్య, దుబాయ్ సాంబయ్యల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 35 సంవత్సరాల తరువాత దాదాపుగా 60 మంది స్నేహితులు, స్నేహితురాళ్ళు కలిసి ఒక కుటుంబంలా ఉండటం, ఒకరి కష్టసుఖాలు పంచుకోవడం, తల్లిదండ్రుల తర్వాత దేవుడు మనకు ఇచ్చిన గొప్ప వరం స్నేహితుడు అని స్నేహబంధంతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో విష్ణు, సోమ రాజు, వెంకన్న, సురేష్, జ్యోతి, రాములు, చంద్రశేఖర్, అనిత, ప్రొఫెసర్ సమ్మయ్య, రాజమొగిలి, శ్రీవాణి, సర్వర్ తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ దుకాణం ద్వారా సన్న బియ్యం పంపిణీ

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 1 (జై భీమ్ న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ మరియూ ముఖ్యమంత్రి గారి స్ఫూర్తితో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి సూచన మేరకు,కూకట్పల్లి నియోజకవర్గంలోని 114 కెపిహెచ్బి డివిజన్ లో అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సీఎం ఆదేశాల మేరకు రేషన్ దుకాణం ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. గత పది సంవత్సరాల్లో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వని ఆనాటి (టిఆర్ఎస్ నిన్నటి బి ఆర్ ఎస్ రేపటి విఆర్ఎస్ పార్టీ) అని మాట్లాడడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అంటే కరీబి హటావో అనే బాటలో నడుస్తుంది. గతంలో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రోటి కపడ ఔర్ మకాన్ అనే నినాదం మీద కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేదల పట్ల వెన్నుదన్నుగా ఉంటుందని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండారగల్ల సంజీవ రావు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఫణీంద్ర కుమార్, బి బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య, రేష్మ, యమునా, దేవ సహాయం రవి, కొమ్ము బాబు, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళ నాయకురాలు యూత్ కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.




# ఉన్నత విద్యా సంస్థల్లో కుల వివక్షను నిరోధించడానికి రోహిత్ చట్టం అవసరం

**రోహిత్ చట్టం కోసం రాష్ట్రవ్యాప్త ప్రజా ఆందోళన ప్రారంభం**
**ఏప్రిల్ 14 నాటికి, కర్ణాటక ప్రభుత్వం రోహిత్ చట్టం అమలును ప్రకటించాలి**




**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

ఉన్నత విద్యా సంస్థల్లో కుల వివక్షను నిరోధించడానికి రోహిత్ చట్టం అవసరం,రోహిత్ చట్టం కోసం రాష్ట్రవ్యాప్త ప్రజా ఆందోళన ప్రారంభిస్తామని, ఏప్రిల్ 14 నాటికి, కర్ణాటక ప్రభుత్వం రోహిత్ చట్టం అమలును ప్రకటించాలి అని కోరుతూ మంగళవారం బెంగళూరులోని ప్రెస్ క్లబ్లో దళిత నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ ప్రవేశిక ప్రతి పౌరునికి సమాన అవకాశాలు మరియు హెూదాను హామీ ఇస్తుంది. కానీ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా దళిత బహుజన యువతకు ఈ రెండు హామీలు నెరవేర్చలేదు. రోహిత్ వేముల, పాయల్ తాడ్వీల కార్పొరేట్ హత్యలు ఈ ఆశల నిరాకరణకు నిలువెత్తు ఉదాహరణ. 2021లో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లోక్‌సభ సభ్యులతో మాట్లాడుతూ 2014-2021 మధ్యకాలంలో ఐఐటీలు, ఐఐఎంలు, ఎన్ఐటీలు, ఇతర కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో 122 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పారు. ఈ 122 మందిలో 68 మంది విద్యార్థులు ఎస్సీ,ఎస్టీ,ఓ బి సి వర్గాలకు చెందినవారు. అలాగే, ఈ సమానత్వ నిరాకరణ కారణంగా, ప్రతి సంవత్సరం వేలాది మంది దళిత బహుజనులు ఉన్నత విద్యలో చేరిన తర్వాత ఆపేస్తున్నారు. డిసెంబర్ 2023లో ప్రభుత్వం పార్లమెంటులో సమర్పించిన గణాంకాల ప్రకారం, 2018-2023 మధ్యకాలంలో కేవలం కేంద్రీయ విశ్వ విద్యాలయాల నుండి 13,000 మంది ఎస్సీ, ఎస్టీ, ఓ బి సి కమ్యూనిటీ విద్యార్థులు తప్పుకున్నారు. దీనికి తోడు కుల వివక్ష అనేది కాలేజీలో చదువుతున్న విద్యార్థులు రోజూ ఎదుర్కొంటున్న వేధింపులు. ఈ సాధారణ హింసను రిటైర్డ్ యు జి సి ఛైర్మన్ సుఖ్‌దేవ్ థోరట్ నేతృత్వంలోని కమిటీ నివేదికలో వివరించింది. హాస్టళ్లు, మెస్‌లు, ప్లేగ్రౌండ్‌లు మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా కులం ఎలా కలుస్తుందో కూడా అతని నివేదిక వివరించింది.

**నేటి పరిస్థితి..**

నేటికీ కర్ణాటకలో విద్యాభ్యాసానికి కులం అడ్డంకిగా ఉంది. ఒకవైపు ప్రభుత్వ విద్యకు ప్రభుత్వం ఇస్తున్న నిధులు రాకపోకలు సాగిస్తూనే మరోవైపు విద్యారంగ ప్రైవేటీకరణ శరవేగంగా సాగుతోంది. అదనంగా, ఎన్ఇపి, సియుఇటి, ఎన్ఇఇటి వంటి విధానాలు విద్యను కేంద్రీకరిస్తున్నాయి. దీని వాల్యూమ్ బాగా చదువుకున్న దళిత-మెజారిటీకి దూరంగా ఉంది. దీనికి ఇటీవలి రెండు ఉదాహరణలు - కేవలం రెండు రోజుల క్రితమే, ఎస్సీ, ఎస్టి, ఓ బి సి కమ్యూనిటీ విద్యార్థుల కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న హాస్టళ్లు ఇంత దయనీయమైన పరిస్థితుల్లో ఉన్నాయని ప్రధాన స్రవంతి మీడియా మొదటి పేజీలలో ప్రచురించింది. రోజూ తలస్నానం కూడా చేయలేని, ఆరోగ్యకరమైన ఆహారం అందని విద్యార్థుల పరిస్థితి రాష్ట్రాన్ని కలిచివేసింది 'విద్య, మహిళలు, పిల్లలు, యువత మరియు క్రీడలపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ' (విద్య, మహిళలు, పిల్లలు, యువత మరియు క్రీడలపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ) ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం, దేశంలోని 30 అతిపెద్ద ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో ఎస్సీ వర్గానికి చెందిన విద్యార్థుల సంఖ్య కేవలం 5శాతం మాత్రమే!

**రోహిత్ చట్టం అవసరం..**

ఉన్నత విద్యా సంస్థల్లో కుల వివక్షను నిరోధించేందుకు ప్రభుత్వం మెరుగైన చర్యలు తీసుకోవాలని కోరుతూ రోహిత్ వేముల తల్లి, పాయల్ తాడ్వి తల్లి 2019లో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఉన్నత విద్యారంగంలో వివక్షను నిరోధించడానికి యు జి సి నిబంధనలు ఉన్నాయని (ఉదాహరణకు - సమాన అవకాశాల సెల్), కానీ అవి పూర్తిగా అమలు చేయబడలేదని మరియు వివక్ష మరియు దళిత బహుజన విద్యార్థులు డ్రాప్ అవుట్‌లను నిరోధించలేదని ఆయన కోర్టుకు తెలిపారు. సుప్రీంకోర్టులో కేసు వేసి ఆరేళ్లు కావస్తున్నా, యూజీసీ నిబంధనలు అమల్లోకి వచ్చి 13 ఏళ్లు కావస్తున్నా.. దేశంలోని యూనివర్సిటీలను పర్యవేక్షించే యూజీసీ మాత్రం వివక్షను నిరోధించడంలో పూర్తిగా విఫలమైంది. ఇప్పటికే ఉన్న నిబంధనను అమలు చేయడానికి బదులుగా, ఫిబ్రవరి 2025లో కొత్త నిబంధనను అమలు చేశారు, దాని గడువు ఏకపక్షంగా ముగిసింది.

మరోవైపు, కుల వివక్షను నిరోధించే చట్టం కుల అట్రాసిటీ నిరోధక చట్టం. అట్రాసిటీ నిరోధక చట్టం దాడి, కుల దుర్వినియోగం, లైంగిక అత్యాచారం వంటి నేర పద్ధతులకు తగినది కానీ కళాశాల స్థాయిలో వివక్షను ఈ చట్టం కింద పరిష్కరించడానికి తగినది కాదు. మరియు ఈ చట్టంలో ఉన్నత విద్యా రంగం దోపిడీకి గురవుతున్న వర్గాల విద్యార్థులకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించలేదు. థోరట్ కమిటీ నివేదికలో పేర్కొన్నట్లుగా, మెరుగైన వాతావరణాన్ని సృష్టించడానికి, దళిత బహుజన విద్యార్థులకు ఆంగ్లంలో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి, అణగారిన కులాలకు చెందిన ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు కూడా కుల సెన్సిటైజేషన్ వర్క్‌షాప్‌లు చేయాలి. నేటి నియమ నిబంధనలలో అది సాధ్యం కాదు. కాబట్టి ప్రస్తుత నియమాలు మరియు చట్టాలు దళిత బహుజన విద్యార్థులకు గౌరవం, సమాన అవకాశాలు మరియు హెూదా కల్పించడంలో విఫలమయ్యాయి, అందుకే నేడు రోహిత్ చట్టం అవసరం. కాబట్టి రోహిత్ చట్టాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ యూనివర్సిటీల్లో నాణ్యమైన విద్యను అందించాలని, ప్రైవేట్ యూనివర్సిటీలను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర స్థాయి ఉద్యమం చేపడుతున్నాం. రాష్ట్ర యువత మాతో చేతులు కలపాలని కోరుతున్నాం. కులరహిత కర్ణాటక నిర్మాణమే మా అంతిమ లక్ష్యం!

**ప్రధాన డిమాండ్లు..**

అంబేద్కర్ జయంతి అయిన ఏప్రిల్ 14 నాటికి రాష్ట్ర ప్రభుత్వం రోహిత్ చట్టం అమలుకు అవసరమైన చర్యలను ప్రకటించాలి. చట్టాన్ని అమలు చేయడానికి దళిత మరియు విధార్తి సంస్థల ప్రతినిధులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలి. కర్నాటక ఉన్నత విద్యా రంగాన్ని వివక్ష రహితంగా చేయడానికి మరియు అందరికీ సమాన అవకాశం కల్పించడానికి తగిన మరియు వేగవంతమైన చర్య తీసుకోవాలి. కుల నిర్మూలన మా అంతిమ లక్ష్యం, ప్రభుత్వం అందుకు తగిన చర్యలు తీసుకోవాలి. ఈ విలేకరుల సమావేశంలో మావల్లి శంకర్, బసవరాజ్ కౌటల్, డా.కె.పి.అశ్విని,అప్పా, డా. నందకుమార్,లేఖ, అదవి సరోవర్, బెనికెరె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమ్ ఆద్మీ పార్టీ ద్వారా ప్రజా చైతన్య ప్రచారం

**బెంగళూరు, జై భీమ్ న్యూస్ :**

బెంగళూరు నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూతనంగా నియమితులైన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం గుండప్ప మాట్లాడుతూ ఇటీవలి కేంద్ర భాజపా, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో పన్నులు, ధరలు పెంచి సామాన్యులు బతకలేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితులపై రాష్ట్రంలో పెద్దఎత్తున ప్రచారం నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్టాంప్ డ్యూటీ ఆస్తులు, రేటు పెంపు, వాహనాల రిజిస్ట్రేషన్ ఫీజు, నందిని పాల ధర, జాతీయ సగటు ధర పెంపు, పెట్రోల్, డీజిల్‌పై పన్ను పెంపు, ఎలక్ట్రిక్ వాహనాలపై పన్ను మినహాయింపు రద్దు, ప్రభుత్వ విద్యా సంస్థల్లో అధిక ట్యూషన్ ఫీజు, తాగునీటి ఖర్చు పెంపు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖరీదైన చికిత్స ఖర్చు, ఆస్తుల పేరుతో రాష్ట్ర బీపీటీసీ పౌరుల పించన్ల భారం. పరిధి, రెట్టింపు ఆస్తి పన్ను, కేపిటిసిఎల్ కొత్త మీటర్ల ధరలను లక్షలకు పెంచింది, రైతుల పంపుసెట్లకు ఖరీదైన ఖర్చు, విద్యుత్ రేట్ల పెంపు మరియు మెట్రో ధరలను 100 శాతం పెంచింది. అదేవిధంగా, బిజెపి కేంద్ర ప్రభుత్వం కూడా టోల్, వైద్యం, కారు, విదేశీ విద్య, వీసా ఫీజు సీఎన్‌జీపై పన్ను పెంపుతో సామాన్యులు అవస్థలు పడుతున్నారు. వీరికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ పార్టీ కార్యకర్తలచే ఈ నెల 5వ తేదీన బెంగళూరు నుంచి పెద్దఎత్తున చైతన్య యాత్ర చేపట్టనున్నట్లు సీతారామ గుండప్ప తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంచిత్ సహవానీ, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ జగదీష్ వి.సదమ్, బెంగళూరు నగర అధ్యక్షుడు సతీష్ కుమార్, హరిహరన్, శశిధర్ ఆరాధ్య, అనిల్ నాచప్ప, అయూబ్ ఖాన్, ఇర్షాద్ ఖాన్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



